ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 40.0
కనిష్ఠం : 25.0

స్వీయ జాగ్రత్తలతో.. ప్రమాదాల నివారణ

- కొయ్యలగూడెం కేంద్రంగా నూతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సీహెచ్.రత్నబాబు



ఇంటర్వ్యూ

ఏలూరు క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి) : 'రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతున్నాయి. కొన్ని సమయాల్లో ఇళ్లల్లోని విద్యుత్ వైర్ల నాణ్యతా లోపంతో, బోర్డులోని స్విచ్‌లు లూజు అవ్వడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. క్షణాల్లోనే లక్షలాది, కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరుగుతుంది. స్వీయ చర్యలతోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చు' అని జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి సీహెచ్ రత్నబాబు పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ'లో పలు అంశాలను వివరించారు.

జిల్లాలో ఎన్ని అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి? వాటి పరిస్థితి ఏమిటి?

- ఏలూరు అగ్నిమాపక కేంద్రానికి రెండు ఫైర్ ఇంజన్లు ఉన్నాయి. భీమడోలు, నూజివీడు, కైకలూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఫైర్‌స్టేషన్లకు ఒక్కొక్క ఫైర్ ఇంజన్ ఉంది. ఔట్‌పోస్టు ఫైర్‌స్టేషన్‌గా కుక్కునూరులో ఏర్పాటు చేశాం. అక్కడ ఒక ఫైర్ ఇంజన్ ఉంది. ఐదేళ్లు పూర్తయిన ఫైర్ ఇంజన్‌లు ఏలూరులో ఒకటి, భీమడోలులో ఒకటి ఉంది. కొత్త ఫైర్ ఇంజన్లు కొద్ది రోజుల్లోనే రానున్నాయి.

నూతనంగా ఫైర్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తారా?

- కొయ్యలగూడెం మండల కేంద్రంగా నూతనంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ఈ ఫైర్‌స్టేషన్ల వల్ల కన్నాపురం, పోలవరం, అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

ఫైర్‌స్టేషన్లలో మౌలిక వసతులు?

- అన్ని ఫైర్‌స్టేషన్లకు అందుబాటులోనే నీటి సదుపాయాలు, బోర్లు ఉన్నాయి. కొన్ని చోట్ల కాలువలు, చెరువుల నీళ్లను కూడా వినియోగించుకోవడానికి చర్యలు తీసుకున్నాం. చింతలపూడి, కైకలూరులో సిబ్బందికి బాత్‌రూములు అందుబాటులో లేవు. స్వచ్ఛాంధ్ర పథకం కింద నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే నిర్మాణాలు చేపడతారు.

జిల్లాలో సిబ్బంది కొరత ఉందా?

- కైకలూరు ఫైర్‌స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. మిగిలిన అన్ని ఫైర్‌స్టేషన్లకు ఫైర్ ఆఫీసర్లు ఉన్నారు. మొత్తం 98 పోస్టులు ఉన్నాయి. 15 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అగ్ని ప్రమాదాల నివారణ జాగ్రత్తలేమిటి?

- వంట అయిపోయిన తర్వాత పుల్లలపొయ్యి అయితే నిప్పులను పూర్తిగా ఆర్పివేయాలి. గ్యాస్ అయితే రెగ్యులేటర్‌ను ఆపివేయాలి. ఊరు వెళ్లి తిరిగి వచ్చినప్పుడు వెంటనే ఇళ్లలో లైట్లు వేయకూడదు. అన్ని తలుపులు తీసిన తర్వాత ఇంట్లో గాలి బయటకు వెళ్లిపోయాకే లైట్లు వేయాలి. వంట చేసేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి.

అపార్టుమెంట్లలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

- అపార్టుమెంట్లలో నాణ్యతలేని విద్యుత్ వైరింగ్, స్విచ్‌ల వల్ల షార్ట్‌సర్క్యూట్ జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. పాత ఎలక్ట్రికల్ వైర్లు, వస్తువులను మార్చుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు.

చెరువులు, నదుల్లో చిక్కుకుంటే ఏ చర్యలు తీసుకుంటారు?

- వరదలు వచ్చినప్పుడో మరే ఇతర కారణాలతోనో నీళ్ల మధ్యలో చిక్కుకుపోతే అలాంటి - మిగతా 8వ పేజీలో

నామినేటెడ్ నజరానా

ఉమ్మడి పశ్చిమకు భారీగా పదవులు

ఉమ్మడి పశ్చిమలో నామినేటెడ్ పదవుల వర్షం కురిసింది. ఒక్కసారిగా కూటమి ప్రభుత్వం ఈ జిల్లాకు ప్రాధాన్యం ఇచ్చింది. మాజీ ఎమ్మెల్యేలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమించారు. గత ఎన్నికల్లో సీటు త్యాగాలకోర్చిన వారికి తగు న్యాయం చేశారు. సాధారణ కార్యకర్తల్ని గుర్తించి పదవులను ఇవ్వడం ఈసారి విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా 22 కార్పొరేషన్ చైర్మన్ పదవులను ప్రకటించగా ఏడుగురు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే ఉన్నారు. ఏలూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గన్ని వీరాంజనేయులుకు ఆప్కాబ్ చైర్మన్ పదవితో పాటు డీసీసీబీ చైర్మన్ పదవి వరించింది.

- మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లుగా నియామకం
- త్యాగాలు చేసిన గన్ని, వలవలకు ప్రాధాన్యం
- సాధారణ కార్యకర్తలకూ జాబితాలో తగిన గుర్తింపు
- ఇడా చైర్మన్‌గా ఏలూరు నగర టీడీపీ అధ్యక్షుడు
- ప్రకటించిన 22 కార్పొరేషన్లలో ఉమ్మడి పశ్చిమలోనే ఏడుగురు..
- ఒక్కసారిగా దయ చూపిన కూటమి ప్రభుత్వం


పీతల సుజాత


వలవల బాబ్జి


ఆకాశపు స్వామి


కొల్లు పెద్దిరాజు



పెద్దిబోయిన శివప్రసాద్, బూరుగుపల్లి శేషారావు


కేఎస్ జవహర్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ పదవుల్లో ఉమ్మడి జిల్లాకు తగిన చోటు లభించింది. రాష్ట్ర స్థాయిలో ఏడుగురికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చైర్మన్ పదవులు వరించాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు నాలుగు, ఏలూరు జిల్లాకు ఒకటి, తూర్పు గోదావరి జిల్లాకు రెండు పదవులు వచ్చాయి. ఈసారి నామినేటెడ్ నియామకాల్లో కనీ,వినీ ఎరుగని రీతిలో ఉమ్మడి పశ్చిమకు పెద్దపీట వేశారు. పార్టీలో సీనియర్లతో పాటు, కార్యకర్తలకు అవకాశం కల్పించారు. ఈ జాబితాను పరిశీలిస్తే నియోజకవర్గాల వారీగా త్యాగశీలురైన మాజీ ఎమ్మెల్యేలకు తగు ప్రాధాన్యం ఇచ్చినట్లయ్యింది. మాజీ మంత్రి పీతల సుజాతకు తొలి దఫాగా నామినేటెడ్‌లో ఒక పదవి ఇచ్చినా అప్పట్లో ఆమె దానిని స్వీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా పీతల సుజాతను తాజాగా నియమించారు. గత ఎన్నికల్లో ఆమెకు సీటు ఇవ్వకపోయినా అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ ప్రధాన కార్యాల యంలో పార్టీ పక్షాన విధానాలను ఎప్పటి కప్పుడు మీడియాకు వివరించడంలో ఆమె ముందు న్నారు. చాలా కాలంగా తనకు ప్రాధాన్యత కలిగిన పదవి ఇవ్వడం ఖాయమని, సీఎం చంద్రబాబు, యువనేత లోకేశ్‌లు ఖచ్చితంగా తనకు ప్రాధాన్యం ఇస్తారని ధీమాగా ఉండగా, ఇప్పుడది నెరవేరింది. తాడేపల్లి గూడెం నుంచి కూటమి ఎన్నికల పొత్తులో భాగంగా గతంలో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వలవల బాబ్జీకి కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కేటాయిం చారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా చాన్నాళ్ల పాటు బాబ్జీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీలో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్‌గా వలవలను నియమించారు. పార్టీకి విస్తృత సేవలం దించిన తాడేపల్లిగూడెంకు చెందిన ఆకాశపు స్వామిని ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నియమించగా, మరోవైపు నర్సాపురానికి చెందిన కొల్లు పెద్దిరాజును ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘం చైర్మన్‌గా నియమిం చారు. ఇంకోవైపు ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ(ఇడా) చైర్మన్ పదవి కోసం సీనియర్లు ప్రయత్నించారు. అయితే దీర్ఘకాలికంగా పార్టీ పట్ల విధేయుడిగా, నమ్మకస్తుడిగా, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ప్రస్తుతం ఏలూరు నగర టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్ ఇడా చైర్మన్‌గా నియమించారు. పార్టీకి బద్దులై వ్యవహరించే వారికి తగిన గుర్తింపు ఉంటుం దనే సంకేతాలు శివప్రసాద్ నియామకంతో అందరికీ తెలిసేలా చేశారు. కొవ్వూరులో గత ఎన్నికల్లో సీటు కోల్పోయిన మాజీ మంత్రి కేఎస్ జవహర్‌కు ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా గుర్తింపు దక్కింది. నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు గత ఎన్నికల్లో కూటమి పొత్తుల్లో భాగంగా మరోసారి పోటీ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. అప్పట్లో ఖచ్చితంగా మీకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఆయనకు పార్టీ హామీ ఇచ్చింది. ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు దక్కుతాయని అందరూ భావించారు.అయితే కీలమైన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా శేషారావును నియమించారు.

సేవలకు దక్కిన గుర్తింపు


చాగంటి మురళీకృష్ణ

నరసాపురం టౌన్ : చాగంటి మురళీకృష్ణకు డీసీఎంఎస్ చైర్మన్ పదవి దక్కడంపై హర్షం వ్యక్తమవుతోంది. జనసేన అధినేత పవన్ సిద్ధాంతాలు నచ్చి 2014లో ఆయన పార్టీలో చేరారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీని ముందుకు నడిపించడంతో ముఖ్యపాత్ర పోషించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవి కట్టబెట్టారు. లక్ష్మణేశ్వరానికి చెందిన ఆయన వ్యాపార వేత్తగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. తన తండ్రి చాగంటి ఉమానాయుడు ఆశయ సాధన కోసం ట్రస్టు ఏర్పాటు చేసి తీర ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. పవన్ పిలుపుతో డొక్కా సీతమ్మ మొబైల్ క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలిని తీర్చారు. చాగంటికి డీసీఎంఎస్ చైర్మన్ పదవి దక్కడంపై విప్ నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బండారు మాధవ నాయుడు, జానకీరామ్, టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామ రాజు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొవ్వలి నాయుడులతో పాటు జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



గన్ని వీరాంజనేయులును అభినందిస్తున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, అభిమానులు

గన్ని..డబుల్ బొనాంజా

- డీసీసీబీ, ఆప్కాబ్ చైర్మన్‌గా నియామకం
- విధేయత,త్యాగాలకు బహుమానం
- డీసీఎంఎస్ చైర్మన్ పదవి జనసేనకే..
- నరసాపురానికి చెందిన మురళీకృష్ణకు పట్టం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

పార్టీ కేడర్, నేతలు ఆశిస్తున్నట్లుగా విధేయతతో పాటు పార్టీ కోసం నిర్విరామంగా కష్టపడిన ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్ పదవితో పాటు డీసీసీబీ చైర్మన్ పదవి వరించాయి. డీసీఎంఎస్ చైర్మన్‌గా నరసాపురం మండలానికి చెందిన జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణను నియమించారు. దీంతో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. ఆప్కాబ్ చైర్మన్ పదవి చాలా కాలంగా గన్నిని వరించడం ఖాయమని వినిపించింది. దానిని నిజం చేస్తూ అధికారికంగా ఆదివారం ప్రకటన వెలువడింది. డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ పదవులకు మిగతా జిల్లాల్లో కొందరితో కూడిన జాబితాను పక్షం రోజుల క్రితమే ప్రకటించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన, టీడీపీకి తగిన రీతిలో నియమాకాలు జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఫలితంగా ఈ రెండింటి నియామకంలో కొంత జాప్యం జరిగింది. దీనికి తెరదించుతూ ఉమ్మడి పశ్చిమ డీసీసీబీ చైర్మన్‌గా, రాష్ట్రస్థాయిలో ఆప్కాబ్ చైర్మన్‌గా నియమించి గన్నికి డబుల్ బొనంజా ప్రకటించారు. వాస్తవానికి డీసీసీబీ చైర్మన్ పదవికి జనసేన ఒకానొక దశలో పోటీకి వచ్చినట్టు అనిపించింది. అయితే తెలుగుదేశం ఆప్కాబ్ చైర్మన్ పదవి గన్నికి కేటాయించాలని చాన్నాళ్ల క్రితమే కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగానే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో తూర్పుగోదావరి డీసీసీబీ జనసేనకు కేటాయిస్తే, ఉమ్మడి పశ్చిమలో టీడీపీకి చెందిన గన్నిని నియమించాలని భావించారు. ఈ నేపథ్యంలో కొంత కీలక చర్చ జరిగింది. ఉమ్మడి పశ్చిమలో డీసీఎంఎస్ చైర్మన్ పదవిని జనసేనకు కట్టబెట్టేలా ప్రతిపాదించారు. కానీ ఆ పార్టీ పక్షాన చైర్మన్ పదవికి ఎవర్ని నియమించాలనే విషయంలో కొంత తర్జనభర్జన సాగింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)ను నియమించబోతు న్నట్టు ప్రచారం సాగింది. అయితే డీసీఎంఎస్ చైర్మన్ పదవి పట్ల చినబాబు ఆసక్తి కనబర్చకపోవడంతో వేరొకర్ని ప్రతిపాదించే క్రమంలో మరోసారి జాప్యం జరిగింది. చివరకు నరసాపురం నియోజకవర్గం లక్ష్మణేశ్వరానికి చెందిన, జనసేన రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చాగంటి - మిగతా 8వ పేజీలో





కల్యాణ వైభోగమే..

ద్వారకాతిరుమల చిన వెంకన్న కల్యాణం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై ఉంచిన బంగారు సింహాసనంపై కల్యాణమూర్తులను ఉంచి అర్చకులు కల్యాణతంతు జరిపారు. కల్యాణ ఘడియలో స్వామివారు అలివేలుమంగ, ఆండాళ్ దేవేరులను పరిణయమాడారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, దేవస్థానం తరపున ఆలయ చైర్మన్ రాజా ఎస్‌వీ సుధాకరరావు కల్యాణమూర్తులకు పట్టువస్త్రాలను అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

■ లోపలి పేజీలో..

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో విస్తృత తనిఖీలు

- శాంతి భద్రతలను బలోపేతం చేసేందుకు ముందస్తు చర్యలు
- డాగ్ స్క్వాడ్‌తో పలు ప్రదేశాల్లో తనిఖీలు ముమ్మరం



■ లోపలి పేజీలో..





ఏలూరు కార్పొరేషన్/పోలవరం, మే 11 (ఆంధ్రజ్యోతి) : భానుడి ప్రతాపానికి జనం బెంబేలెత్తుతున్నారు. ఆదివారం ఉదయం నుంచే ఎండలు దారెత్తించాయి. ఎండ ప్రతాపానికి భయపడిన ప్రజానీకం ఇళ్లకే పరిమితం కావడంతో ఉదయం 11 గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. సాయంత్రం వేళల్లో వాతావరణం కొద్దిగా చల్లబడినప్పటికీ మధ్యాహ్న వేళల్లో మాత్రం ప్రచండ భానుడు ప్రతాపం చూపడంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. రాకపోకలు సాగించేందుకు సాహసించడంలేదు. కూల్ డ్రింక్‌లు, జ్యూసులు, కొబ్బరి బొండాలు, తాటి ముంజలకు గిరాకీ పెరిగింది.

ఉమ్మడి పశ్చిమలో రేపు వేడిగాలుల తీవ్రత

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

ఏలూరు సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈనెల 13వ తేదీ మంగళవారం వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వేడిగాలుల తీవ్రత కొనసాగుతోంది. వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా వేడిగాలుల తీవ్రత గత రెండు రోజులుగా కొనసాగుతోంది. ఈనెల 13న ఏలూరు జిల్లాలో ఒకచోట అతి తీవ్రంగా వేడిగాలులు, తొమ్మిది చోట్ల తీవ్రంగా వేడిగాలులు వీస్తాయని, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏడు చోట్ల తీవ్రంగా వేడిగాలులు వీస్తాయని తెలిపింది. ఈనెల 13న ఏలూరు జిల్లాలోని భీమడోలు మండలంలో 45.6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదవుతుందని, అతి తీవ్రంగా వేడిగాలులు వీస్తాయని, ద్వారకాతిరుమల మండలంలో 43.6, ఏలూరు 46.8, కైకలూరు 45.9, కలిదిండి 43.4, మండవల్లి 46.5, నిడమర్రు 45.2, ఉంగుటూరు 44.4, వేలేరుపాడు మండలంలో 44.2 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని , తీవ్రమైన వేడి గాలులు ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపింది, పశ్చిమ గోదావరి జిల్లాలోని గణపవరం మండలంలో 44 , ఆచంటలో 42.8, ఆకివీడులో 45.1, పెంటపాడులో 44.1, తాడేపల్లిగూడెంలో 43.8, తణుకులో 43.9, ఉండిలో 43.5 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, తీవ్రంగా వేడిగాలుల ప్రభావం ఉంటుందని తెలిపింది. మిగిలిన ప్రాంతాల్లో చాలాచోట్ల 42 డిగ్రీల నుంచి 46 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పలు చోట్ల ఆదివారం అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే తప్ప బహిరంగంగా రహదారులపై ప్రయాణిం చవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank
సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మే 22, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలమే తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762019030	సుమిత్ర గురువగల్
068762019041	షికిల్ ఘర్ మహమ్మద్ హుస్సేన్
శాఖ పేరు: అముదాలవలస	
735962000376	మంగిశెట్టి రాంబాబు
శాఖ పేరు: అనంతపురం- బళ్లారి రోడ్	
460462000224	కె రాధమ్మ
శాఖ పేరు: అనంతపురం- రాంనగర్	
355162003804	కొండ్రెడ్డి రమణా రెడ్డి
355162003809	దూదేకుల అల్లి పీరా
శాఖ పేరు: అనపర్తి	
067762014494	తెటలి శ్రీనివాస రెడ్డి
067705017323	ముత్యాలశెట్టి కుమారి
067705016007	వాగిరెడ్డి ద్వారంపూడి
067762017358	విద్యా సాగర్ తిరగతి
శాఖ పేరు: బాపులపాడు- హనుమాన్ జంక్షన్	
412862003126	ముడి వెంకట లీలా కృష్ణ
శాఖ పేరు: కడప	
067462014191	షేక్ ముస్తాన్
శాఖ పేరు: డోన్	
794962000071	అర్లగుంట్ల విజయ్ కుమార్
శాఖ పేరు: గుంతకల్	
067162015995	దాసరి నాగరాజు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762006434	సూరేపల్లి కొండ
179762006426	రాయల నాగేశ్వరావు
శాఖ పేరు: కందుకూరు	
069762020631	మద్దులూరి కోటేశ్వరరావు
069762021455	మద్దులూరి కోటేశ్వరరావు
శాఖ పేరు: కరివెన	
752462000664	పి మదనపాపలి
శాఖ పేరు: కావలి	
069362013508	సుందర రామి రెడ్డి కోట
శాఖ పేరు: కొవ్వూరు	
378762001153	లీసు పావని ప్రియా రమ్య
శాఖ పేరు: కర్నూలు	
027962019129	కురువ మధు శేఖర్
శాఖ పేరు: నందలూరు	
177505000730	గండికోట గంగాదేవి
శాఖ పేరు: నంద్యాల	
068862014393	షేక్ కరీమ్
068862014841	అనుపూరి వేదవతి
శాఖ పేరు: నర్సీపట్నం	
400262000705	దొంగబంటి రాంబాబు
శాఖ పేరు: ఒంగోలు	
131362009219	మిత్తిపాటి యేసుబు
శాఖ పేరు: పార్వతీపురం	
070162016333	ములగాన సరోజిని
శాఖ పేరు: పెద్ద టేకూరు	
285705000899	నాయకటి నాగరాజు
శాఖ పేరు: పోరంకి	
236862001737	శ్రీరమణేని మణిలక్ష్మి
236862002122	మోటూరి వెంకట హేమంత
శాఖ పేరు: పుల్లంపేట	
204662000606	పల్లిరి మంజుల
204662000607	పల్లిరి మంజుల
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008002	సాయి ప్రభు వెల్లర్స్
శాఖ పేరు: రాజమండ్రి- దానవాయిపేట	
118562004772	మామిడి వీర వెంకట రామ జ్యోతిర్మయి
శాఖ పేరు: రాజంపేట	
067662011488	తిప్పన హరిప్రసాద్
067662011348	పెదికొండల లక్ష్మమ్మ
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016146	పెమ్మనబోయిన గోపాలకృష్ణ
శాఖ పేరు: తాడిపత్రి	
130562007773	షేక్ మొహమ్మద్ రఫీ
130562007783	గంగిరెడ్డి గారి ప్రతాపరెడ్డి
శాఖ పేరు: తిరువూరు	
395962001885	షేక్ ఫాతిమా
395962002106	షేక్ ఫాతిమా
శాఖ పేరు: తుని	
197962012946	లీలి సూర్యచక్రం
శాఖ పేరు: విశాఖపట్నం- అచ్యుతాపురం	
421062000792	వెంకట వినోద్ కుమార్ వేగి
శాఖ పేరు: విశాఖపట్నం-కూర్మనపాలెం	
437962000946	నల్లజ్యోతి సాహూ
శాఖ పేరు: విన్నకోట	
460062000137	మట్టా సత్యనారాయణ
శాఖ పేరు: హిమ్మంగి	
307205002334	రొట్ట రాజా
307262002601	ఇంజరాపు శ్రీను
307262002046	బొల్లు లోవరాజు
శాఖ పేరు: ఉయ్యూరు- ఆంధ్రప్రదేశ్	
375962002390	మహమ్మద్ హాసన్ బాషా
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062006972	వానర్ల గాయత్రి
శాఖ పేరు: బెంగళూరు- బిత్తరహళ్లి	
369862002353	అల్లూరి రాజేష్
369862002344	అల్లూరి రాజేష్
శాఖ పేరు: భువనగిరి	
380162005165	మేడమ్మన రాజు
శాఖ పేరు: చిన్న- అకల్లి	
365862000441	సోడా హరీష్
శాఖ పేరు: చౌటుప్పల్	
756262000732	బొమ్మరి సాయి కుమార్
756262000790	బొమ్మరి సాయి కుమార్
శాఖ పేరు: గద్వాల్	
092062015479	కె నరేష్
శాఖ పేరు: కోలనువాలిపల్లి	
222262001735	గుడిసె నారాయణమ్మ
శాఖ పేరు: కోరుట్ల	
775562000419	గుండ్ల లక్ష్మీ
శాఖ పేరు: కొత్తూరు	
760862001054	సబల కుమార్
శాఖ పేరు: పరకాల	
749262002924	చెలిక శోభన్ బాబు
శాఖ పేరు: పూణే- అప్పర్ సాగర్ దాస్ రోడ్	
187862002633	వేలూరి జనార్ధన్ రెడ్డి
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000120	మరివాడ సూర్యనారాయణ
శాఖ పేరు: షాద్‌నగర్	
144762002378	వివేక్ కుమార్
శాఖ పేరు: సిద్దిపేట	
069162020934	జమిలి స్వామి
069162023364	నీల యాదగిరి
శాఖ పేరు: తాండూరు	
379862007141	పాశం వెంకటేశం
శాఖ పేరు: వరంగల్- జెపిఎన్ రోడ్	
092262008619	నల్లివెల శివకుమార్
శాఖ పేరు: జహీరాబాద్	
083662016526	పరిమలి వసంతరావు

తేది : 12.05.2025
ప్రదేశం: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, విశాఖపట్నం, వై.ఎస్.ఆర్, వరంగల్, తాండూర్ (రంగారెడ్డి జిల్లా), సిద్దిపేట, ప్రకాశం, నల్గొండ, నెల్లూరు, మహబూబ్‌నగర్, కోరుట్ల, ఆత్మకూర్, చిత్తూరు

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

వైభవంగా ముగిసిన సాహితీ సంబరాలు


కవిని సత్కరిస్తున్న ప్రతినిధులు

ఏలూరు రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరులో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, సదస్సులు, నాటికలు, ఏకపాత్రాభినయాలు, మ్యూజిక్, కూచిపూడి, భరత నాట్యం, తదితర ప్రదర్శనలతో పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన కవులు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక మాట్లాడుతూ ఇటువంటి బృహత్తర కార్యక్రమం వల్ల తెలుగు భాష పరిడవిల్లుతుందన్నారు. విశిష్ట అతిథి ఏపీ ఎన్‌ఆర్టీ మాజీ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్, టీడీపీ మీడియా ప్రతినిధి బోళ్ల సతీష్‌బాబు మాట్లాడుతూ ఇటువంటి రికార్డు కార్యక్రమాలు చేయడం శ్రీశ్రీ కళావేదికకే సాధ్యం అన్నారు. కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేస్తోన్న సాహితీ సేవలను కొనియాడారు. ప్రోగ్రామ్ కన్వీనర్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, చిట్టే లలిత, డెబా విజయ్‌కుమార్, రాజేంద్ర, సతీష్, కరుణాకర్, నల్లా భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



చెస్ టైటిల్ విజేత యాషిల్‌ను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

అండర్-7 రాష్ట్రస్థాయి చెస్ విజేత యాషిల్

తాడేపల్లిగూడెం రూరల్, మే11 (ఆంధ్రజ్యోతి): అండర్-7 రాష్ట్రస్థాయి చెస్ టైటిల్‌ను తాడేపల్లిగూడెంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి యాషిల్ సాధించాడని ప్రిన్సిపాల్ ఉమా శ్రీనివాస్ తెలిపారు. గుంటూరులోని పెదకాకానిలో శనివారం ఎస్.కన్వెన్షన్‌లో ముగిసిన అండర్-7 రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో విజయం సాధించడంతో పాటు జాతీయస్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆదివారం స్కూలులో యాషిల్‌ను యాజమాన్యం, సిబ్బంది అభినందించారు.

శ్రీవారికి వెండి కిరీటం, కవచం అందజేత


వెండి కిరీటం, కవచం అందిస్తున్న భక్తులు

పెదవేగి, మే 11(ఆంధ్రజ్యోతి) : రాయన్నపాలెంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామికి భక్తులు వెండి కిరీటం, కవచం అందించారు. ఆదివారం ఉదయం స్వామిని దర్శించుకున్న భక్తులు యలమంచిలి పండుబాబు, వాణీ దంపతులు స్వామివారికి రూ.2.50 లక్షల విలువైన వెండి కిరీటం, కవచం అందించారు. సోమవారం నిర్వహించే కల్యాణ మహోత్సవానికి అవసరమైన కల్యాణ వస్త్రాలు అందించారు. యలమంచిలి రాధాకృష్ణ దంపతులు రూ.లక్ష విలువైన బంగారు మంగళసూత్రాన్ని బహూకరించారు. చదలవాడ శ్రీధర్, రమ్యశ్రీ దంపతులు అన్నదానానికి రూ.1.50 లక్షలు విరాళం అందించారు. కొండలరావుపాలెంకు చెందిన బొద్దూరి వెంకటరెడ్డి స్వామివారి ధూపదీప నైవేద్యాలకు సంబంధించి ఏడాదికి సరిపడా సరుకులను అందించారని ఆలయ కమిటీ సభ్యుడు మంచినేని శ్రీనివాసరావు తెలిపారు.

గుబ్బల మంగమ్మ సన్నిధిలో భక్తులు కిటకిట


గుబ్బల మంగమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

బుట్టాయగూడెం, మే 11(ఆంధ్రజ్యోతి): మన్యం బిడ్డల ఆరాధ్య దైవం గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తుల రాకతో అమ్మవారి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ పరిసరం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఏజెన్సీకి తరలివచ్చి దర్శించుకున్నారు. వేసవి సెలవులు, పరీక్షల ఫలితాలు వెలువడడంతో ఏజెన్సీకి భక్తుల రాక పెరిగింది. అమ్మవారి దర్శనాల అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లను చేశారు.


సైనికులకు మద్దతుగా పోస్టర్లతో నినాదాలు చేస్తున్న సభ్యులు

'ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి'

భీమవరంటౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్ వంకర బుద్ధిని అంతం చేయాలని, ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే లక్ష్యమని యూత్ హాస్టల్స్ సభ్యులు నందమూరి రాజేష్, ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు యింటి సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం వెంకట్రామ థియేటర్ వద్ద ఆదివారం జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో 26 మంది పర్యాటకులను విచక్షణారహితంగా కాల్చి చంపిన వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించకూడదన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ప్రజానాట్యమండలి సభ్యులు ఎస్కే చాన్‌బాషా, మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాము, కొప్పినీడి బాబీ, కోయ రాంబాబు ఉన్నారు.

తణుకు అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం



తణుకు, మే11(ఆంధ్రజ్యోతి) :తణుకు రామకృష్ణ రెసిడెన్సీ అపార్టుమెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో ఆదివారం అగ్నిప్రమాదం జరిగింది. వివరాలివి.. ప్రభుత్వ మాజీ వైద్యుడు సుంకవల్లి రామకృష్ణకు చెందిన అపార్ట్‌మెంట్‌లో వడ్లపట్ల శ్రీలక్ష్మికి చెందిన ప్లాట్‌లో ఫ్రిజ్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఎలక్ట్రికల్ పరికరాలైన ఏసీలు, ఫ్రిజ్, ఫర్నీచర్, వస్త్రాలు వంటివి అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం జరిగినప్పుడు అపార్టుమెంటు ఫ్లోర్ నుంచి పెద్దఎత్తున పొగలు వ్యాపించాయి. చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు ఆందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక అధికారులు వచ్చి మంటలను అదుపు చేశారు. రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

సేవకు ప్రతిరూపమే.. నర్సులు

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం


నర్సులు

వైద్య సేవల్లో రోగికి తన ప్రశాంతమైన పిలుపు, సేవాతత్పరతతో కొండంత ధైర్యాన్ని నింపడంలో నర్సులదే కీలక పాత్ర. రోగులను విసుక్కోకుండా డాక్టర్ అందుబాటులోకి వచ్చే వరకు రోగులకు సేవలందించడంలో నర్సుల పాత్ర మరువలేనిది. ది లేడీ విత్‌ది లాంప్‌గా పేరుగాంచిన ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లోరెన్స్ నైటింగేల్ సమాజ సేవకురాలు, మొదటి నర్సు, ఆమె 1820 మే 12న జన్మించారు. నర్సుగా ప్రపంచ యుద్ధంలో గాయపడిన సైనికులకు సేవ చేసి, వారిని బతికించేలా ఆశలు చిగురింపచేశారు. నర్సుల వృత్తుల్లోని వారికి ఆమె ప్రధాన ఆరాధ్య దైవంగా నిలిచారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి పురస్కరించుకుని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- సిబ్బంది కొరతతో తప్పని అవస్థలు
- సచివాలయంలో ఉద్యోగులుగా నియమించడంతో తగ్గిన గుర్తింపు!
- పనిభారం పెరిగిందంటూ నర్సుల ఆవేదన

ఏలూరు/తణుకు రూరల్/భీమవరం క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి :

వైద్యరంగంలో నర్సులు నిత్యం ఎదుర్కొంటున్న సవాళ్లు, పనిఒత్తిడితో సతమతమవుతూ రోగులకు అహోరాత్రులు సేవలతో మునిగి తేలుతున్నారు. వారి సేవకు వెల కట్టలేము. అయినప్పటికీ వారిని సమాజంలో గౌరవించడమే వారికిచ్చే నిజమైన బహుమానం. ఉమ్మడి పశ్చిమ జిల్లాలో మొత్తం 559 ఆరోగ్య ఉప కేంద్రాలు వుండగా వాటిలో మొత్తం 653 మందికి గానూ 295 మంది ఏఎన్‌ఎంలు నర్సులుగా పనిచేస్తున్నారు. వీరితో పాటు గ్రామ సచివాలయాలలో మొత్తం 1,174 మంది సచివాలయ ఏఎన్‌ఎంలుగా పనిచేస్తున్నారు. 120 మంది రెండో ఏఎన్‌ఎంలతో మొత్తం 1,589 మంది నర్సులు పని చేస్తుండగా, 770 మంది జనరల్ నర్సింగ్ సిబ్బంది పలు ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్నారు.

వెంటాడుతున్న నర్సుల కొరత

పలు పీహెచ్‌సీల్లో నర్సుల కొరత వెంటాడుతోంది. చాలాచోట్ల ఇద్దరికి మించి విధుల్లో లేకపోవడంతో నర్సులపరంగా పీహెచ్‌సీల్లో స్టాఫ్‌నర్సులు ఒంటరిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మండల హెడ్‌క్వార్టర్స్‌లోను పనిభారంతో సతమతం అవుతున్నారు. నిత్యం రోగులను చూసుకోవడంతో పాటు పలు యాప్‌ల్లో పేషంట్ల నమోదుతో పాటు, వారి వివరాలను బుక్‌లలో ఎంట్రీలు చేయాల్సి రావడంతో వారు తీవ్ర పనిఒత్తిడికి లోనవుతున్నారు. జనరల్ బదిలీల్లో భాగంగా అవుట్‌ సోర్సింగ్ సిబ్బందిని కూడా పీహెచ్‌సీలకు బదిలీలు చేస్తే దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేసే హెడ్, ఇతర నర్సులు తాము కోరు కున్న ప్రాంతంలో పనిచేయడానికి వీలుంటుందని వారు చెబుతున్నారు. పీహెచ్‌సీల్లో ముగ్గురు నర్సులుండాలి. మెటర్నిటీ లీవులు ఇతర కారణాలతో ఇద్దరే ఉంటే ఒకరు పగలు డ్యూటీ చేస్తే మరొకరు రాత్రి నుంచి ఉదయం వరకు విధుల్లో ఉండాల్సి వస్తోంది. ఏజెన్సీ ఏరియాలో నర్సులను ఒకచోట నుంచి మరో చోటకు బదిలీ జరగడం లేదన్న విమర్శలున్నాయి. ప్రతీ రెండేళ్లకు విధిగా బదిలీ చేయాల్సి ఉన్నా.. అలా జరగడం లేదు.

సచివాలయమే అసలు సమస్య

గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి సచివాలయానికి ఒక ఏఎన్‌ఎంను నియమించారు. వీరు మిగిలిన సచివాలయ ఉద్యోగులలో నర్సులు కూడా ఒక ఉద్యోగులుగా నియమించడంతో అప్పటివరకు నర్సులకు వున్న ప్రత్యేక గుర్తింపు తగ్గిపోయిందని పేర్కొంటున్నారు. వీరు సచివాలయానికే నియమితులు కావడంతో వీరి మాతృసంస్థలో పనిచేస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థ నుంచి జీతభత్యాలు తీసుకోవడంతో అటు పంచాయతీ రాజ్ పనులు, ఇటు వైద్య ఆరోగ్య పనులు చేస్తూ ఎదురయ్యే సమస్యలతో సతమతమవుతున్నారు. సుమారు 36 మొబైల్ యాప్‌లను ఆన్‌లైన్‌లో పనులు చేస్తూ మరోవైపు నిత్యం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎప్పటికప్పుడు టీకాలు, వైద్య పరీక్షలు చేయించవలసి వస్తుంది. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా నర్సులందరికీ కామన్ నిబంధనలు, వేతనాలు కల్పించి, వైద్య సేవలు, విధులకే పరిమితం చేయాలని కోరుతున్నారు.

పీహెచ్‌సీల్లో నర్సుల కొరత



పీహెచ్‌సీల్లో నర్సుల కొరత వల్ల అత్యవసర సెలవులకు ఇబ్బంది వస్తోంది. సిబ్బంది కొరత నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జనరల్ బదిలీల్లో భాగంగా అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని బదిలీ చేయాలి. అప్పుడు ఇతర నర్సులు కోరుకున్న ప్రాంతంలో పనిచేసే అవకాశం ఉంటుంది.

- ఎన్.బేబిఉమ
ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏలూరు

పనిభారం తగ్గించాలి



సచివాలయాల్లో పని చేస్తున్న నర్సులు మాతృ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పనులతో పాటు గ్రామ పంచాయతీ ద్వారా చేసే ఇతర పనులు చేయడంలో నర్సులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. మొబైల్ యాప్‌ల వల్ల వైద్య సేవలు పూర్తికావడం లేదు.

- కాట్రగడ్డ సుభాషిణి,
పీహెచ్‌ఎన్ అండ్ సీహెచ్‌వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు. తణుకు.

వృత్తినే దైవంగా భావిస్తా..



రోగులు ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి వారికి సేవలందించడానికే ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తాం. వైద్యుల సలహాలు, సూచనల మేరకు వైద్యం అందించి వారు త్వరగా కోలుకునే విధంగా ప్రయత్నిస్తాం. వృత్తిని దైవంగా భావించి సేవలందిస్తాం.

-ఎస్. జగదాంబ
స్టాఫ్ నర్స్, భీమవరం ప్రభుత్వాసుపత్రి.

కల్యాణ వైభోగమే..

- చిన్న తిరుమలేశుని కల్యాణం కడురమణీయం


స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు తెస్తున్న ఎమ్మెల్యే, ఈవోలు.


స్వామి, అమ్మవార్లను వేర్వేరు వాహనాల్లో ఉంచి కల్యాణవేదిక వద్దకు తీసుకొస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల, మే 11(ఆంధ్రజ్యోతి): అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన చిన్న తిరుమలేశుని కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షిస్తే.. ఆ భాగ్యం కమనీయం.. కడు రమణీయం. సర్వ జగద్రక్షకుడైన శ్రీవారు సర్వాభరణ భూషితుడై పెళ్లి అలంకారాల్లో ఉండి, నుదుటున కల్యాణతిలకం.. బుగ్గన చుక్కలతో సిగ్గులొలుకుతున్న అలివేలు మంగ, ఆండాళ్ దేవేరులను ఆదివారం రాత్రి పరిణయమాడారు.

వేదిక వద్దకు కల్యాణమూర్తులు..

తొళక్క వాహనంపై ఆదివారం రాత్రి శ్రీవారు, అమ్మవార్ల కల్యాణమూర్తులను ఉంచి అలంకరించి ఆలయ అనివేటి మండపంలో ఏర్పాటుచేసిన వేదిక దగ్గరకు అట్టహాసంగా తెచ్చారు. ముందుగా వేదికను పచ్చిపూలతో, కళాసౌందర్యాలతో నయనానందకరంగా అలంకరించారు. బంగారు సింహాసనంపై కల్యాణ మూర్తులను ఉంచి అర్చకులు కల్యాణతంతును ప్రారంభించారు.

కల్యాణతంతు ఇలా..

పాంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమాన్ని అనుసరించి జరిగిన కల్యాణతంతులో భాగంగా అర్చకులు ముందుగా శాంతి హోమాన్ని జరిపి సర్వ దేవతారాధన, సంకల్పం తదితర నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, దేవస్థానం తరఫున ఆలయ చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు కల్యాణ మూర్తులకు పటువస్త్రాలను అందజేశారు. అర్చకులు మూర్తులకు మధుపర్కాలను సమర్పించారు. సుముహూర్త సమయంలో జీలకర్ర, బెల్లం ధరింపచేసి భక్తుల గోవిందనామ స్మరణల నడుమ మాంగల్యధారణ, తలంబ్రాలు వైభవోపేతంగా జరిపించారు. ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించి ఆద్యంతం ఈ వేడుకలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చినవెంకన్నకు దుర్గమ్మ నుంచి పట్టువస్త్రాలు

చిన్న తిరుమలేశునికి దివ్య కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రి, శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి ఆలయ ఈవో వీకే నాయక్ దంపతులు వచ్చి పట్టువస్త్రాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం సత్కరించారు. తొలుత వీరు పట్టువస్త్రాలను శిరస్సుపై ఉంచుకుని ఆలయ ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దేవస్థానం ఈవో ఎన్వీ సత్యనారాయణ మూర్తికి అందించారు. విజయవాడ దేవస్థానం ప్రధానార్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్, శంకర శాండిల్య, వేదపండితులు పాల్గొన్నారు.



జగన్మోహినిగా శ్రీవారు

- అపురూప లావణ్యాలను ఒలికిస్తూ.. మోహినీ అలంకారంలో శ్రీవారు ఆదివారం భక్తజనులకు దర్శనమిచ్చారు. చినవెంకన్న వైశాఖ మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముగ్ధమనోహర రూప లావణ్యాలతో జగన్మోహినిగా స్వామివారు భక్తులను కటాక్షించారు. క్షీర సాగర మదనంలో ఉద్భవించిన అమృతాన్ని దేవ, దానవులకు పంచేందుకు శ్రీమహావిష్ణువు స్త్రీ రూపంలోకి మారారు. ఈ అలంకరణను అధిక సంఖ్యలో భక్తులు దర్శించి తరించారు.

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో విస్తృత తనిఖీలు

- శాంతి భద్రతలను బలోపేతం చేసేందుకు ముందస్తు చర్యలు
- డాగ్ స్క్వాడ్‌తో పలు ప్రదేశాల్లో తనిఖీలు ముమ్మరం


భీమవరంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

ఏలూరు క్రైం/భీమవరం క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి) : భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పరిస్థితుల నేపథ్యంలో, ఆపరేషన్ సిందూర్ యుద్ధ వాతావరణ దృష్ట్యా, శాంతి భద్రతలను బలోపేతం చేసేందుకు ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు ఆదివారం విస్తృతంగా తనిఖీలు చేశారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రజల రక్షణకు భద్రతా చర్యలు చేపట్టినట్టు పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, రహదారులపై వాహనాల తనిఖీలను ఆదివారం సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు నిర్వహించారు. పోలీసు జాగిలాలను, బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేయించారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

- పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశానుసారం జిల్లా పోలీసు విభాగం బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఇతర నిఘా విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక బలగాలు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, వ్యాపార ప్రాంగణాలు, ప్రజా సంబంధిత ప్రదేశాల్లో అప్రమత్తంగా తనిఖీలు నిర్వహించాయి. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, లగేజీపై ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు."న జిల్లాలోని ప్రధాన రహదారులు, అంతర్- జిల్లా సరిహద్దులు, ఎంట్రీ/ ఎగ్జిట్ పాయింట్ల వద్ద వాహన తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేసి అవసరమైతే స్వాధీనం చేసుకున్నారు.



ఏలూరు కొత్తబస్టాండ్, గణపవరం బస్టాండ్‌లో పోలీసుల తనిఖీల దృశ్యాలు

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

- మరొకరికి గాయాలు


జోషి మృతదేహం

ఏలూరు క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి) : వేగంగా వెళ్తున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఐరన్ గ్రిల్‌ను ఢీకొట్టడంతో ఒక యువకుడు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. ఏలూరులోని నవాబుపేటకు చెందిన నూతిలపాటి జోషి(24), అతని బంధువైన పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన మారుమూడి మణిబాబు కలిసి ఆదివారం రాత్రి ఏలూరు నుంచి అమ్మపాలెం గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుం డగా దుగ్గిరాల సమీపంలో ఐరన్ గ్రిల్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే జోషి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మణిబాబు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. అతడి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

ప్రేమకు బలైన విద్యార్థిని

- ఆసుపత్రి మార్చురీ వద్ద న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, పలు సంఘాల నాయకుల ఆందోళన


ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు, పలు సంఘాల నాయకులు

ఏలూరు క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రేమించిన యువకుడు పెళ్లి చేసుకోకుండా మోసగించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ విద్యార్థిని చీమల మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో పలు సంఘాలు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేశారు. ఏలూరులోని నల్లదిబ్బ ప్రాంతానికి చెందిన టి.మాధవి(19) ఒక కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుంది. అదే ప్రాంతంలో చర్చిని నిర్వహిస్తున్న గెడ్డం లోవరాజు కుమారుడు సంతోష్ కుమార్ గత కొంతకాలం నుంచి ఆ విద్యార్థినిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు. పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు మనస్తాపానికి గురై ఈనెల 7న చీమల మందు తాగేసింది. అస్వస్థతకు గురైన ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న ఆ విద్యార్థిని ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ ఘటనపై ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసి గడ్డం సంతోష్‌కు మార్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నాడు.

న్యాయం చేయండి

ప్రేమ పేరుతో అన్యాయానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన మాధవి కుటుంబానికి న్యాయం చేయాలంటూ పలు ప్రజా సంఘాలు ఏలూరు ప్రభుత్వాసుపత్రి వద్ద ఆదివారం మధ్యాహ్నం ఆందోళన చేపట్టారు. మాధవి తండ్రి శివ నాగరాజు ముఠా కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె మరణానికి కారణమైన గడ్డం సంతోష్‌కుమార్, అతని తల్లిదండ్రులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



జంగారెడ్డిగూడెం, మే 11(ఆంధ్రజ్యోతి) : మతిస్థిమితం లేని మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశామని లక్కవరం ఎస్ఐ ఎస్.కె.శశాంక ఆదివారం తెలిపారు. ఇంగుర్తి చిన్నారి అనే మహిళ భర్తతో విడిపోయి తన పదకొండేళ్ల కుమారుడితో కలిసి జంగారెడ్డిగూడెం మండలం నాగుల గూడెంలో ఆమె తల్లి కంకిపాటి పల్లమ్మతో కలిసి ఉంటోంది. ఈనెల పదో తేదీ సాయంత్రం తన కుమారుడితో కలిసి గ్రామంలో ట్యాబ్లెట్ల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆ తర్వాత ఆమె కుమారుడు మాత్రమే ఇంటికి వచ్చి అమ్మ కనిపించడం లేదని చెప్పాడు. గ్రామంలోను, చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ దొరకలేదు. ఆదివారం పోలీసులకు తల్లి పల్లమ్మ ఫిర్యాదు చేసింది. అదృశ్యమైన మహిళకు మతి స్థిమితం లేదని ఎక్కడైనా కనిపిస్తే 94407 96629 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

కనకదుర్గమ్మ ఆలయంలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

ఏలూరు కార్పొరేషన్, మే 11(ఆంధ్రజ్యోతి) : బావిశెట్టివారిపేటలోని కనకదుర్గాంబ ఆలయంలో మూడ్రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పుష్ప యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు యడవల్లి శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో అర్చక, యాజ్ఞిక బృందం సంయుక్తంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. చిన నాగేశ్వరరావు, సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. సోమ, మంగళవారాల్లో పుష్ప యాగ కార్యక్రమాలు జరుగుతాయని ఈవో తెలిపారు.

చిన తిరుమలేశుని సన్నిధిలో ప్రవీణ్ చంద్

ద్వారకాతిరుమల, మే 11(ఆంధ్రజ్యోతి): చిన్న తిరుమలేశుని ఆలయాన్ని ఏపీసీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అర్చకులు వేదా శీర్వచనం ఇవ్వగా ఏఈవో నటరాజారావు స్వామివారి జ్ఞాపికను అందజేశారు.



14న విజయవాడలో ఏపీటీఎఫ్ ధర్నా

ఏలూరు అర్బన్, మే 11(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అమలు చేయనున్న 9 రకాల బడుల వ్యవస్థను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న విజయవాడలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ధర్నాను నిర్వహించనున్నట్టు ఆ సంఘ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామారావు, రెడ్డి దొర తెలిపారు. పాత విధానంలోనే పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలని, 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, నివేదిక వచ్చేలోగా మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను మంజూరుచేయాలని, సంపాదిత సెలవు నగదును బ్యాంకుఖాతాల్లో జమచేయాలని కోరారు. విజయవాడలో 14న నిర్వహించనున్న ధర్నాకు ఉమ్మడి జిల్లా నుంచి ఉపాధ్యాయులు, సంఘ నాయకులు హాజరుకావాలన్నారు.

మోసగించిన యువకుడ్ని కఠినంగా శిక్షించాలి

ఏలూరు రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి) : విద్యార్థిని మాధవి ఆత్మహత్యకు కారకులైన గెద్దం సంతోశ్, అతని తల్లిదండ్రులు, మేనమామను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.హైమావతి, ఎ.శ్యామలరాణి డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఐ కాలేజీలో డిగ్రీ సెకండియర్ చదువుతున్న పంపాల మాధవిని గడ్డం సంతోష్ ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని చెప్పి నిరాకరించడంతో మనోవేదకు గుర్తై ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ ఆత్మహత్యకు కారకులైన గెద్దం సంతోశ్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి నిరాకరించడంతో మనోవేదకు గుర్తై ఆత్మహత్య చేసుకుందన్నారు.ఈ ఆత్మహత్యకు కారకులైన గెద్దం సంతోశ్ తల్లిదండ్రులు, మేనమామలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇన్విటేషన్ చెస్ విజేత సుకీర్తి



ఏలూరు, మే11(ఆంధ్రజ్యోతి) : నగరంలో లిటిల్ మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఇన్విటేషన్ చెస్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. విజేతగా సుకీర్తి నిలువగా, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాల్లో తేజస్వి, విహాన్, హాసినిలు నిలిచారు. అండర్-7 బాల, బాలికల విభాగాల్లో లోచన్, హర్షిత, అండర్-9లో ఆస్రిత్, సూర్యజ, అండర్-11లో నంద కిశోర్, జస్రిత, అండర్-13లో విశ్వ, ఇషిత, అండర్-15లో ఇస్మాయిల్, లాస్యలు జయకేతనం ఎగురవేశారు. బహుమతుల ప్రదానోత్సవంలో లిటిల్ మాస్టర్స్ చెస్ అకాడమీ డైరెక్టర్ డి.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డి.హైమావతి ఉన్నారు.

కేథలిక్‌ల కొత్త పోప్ నియామకంపై హర్షం


జ్ఞాపికను అందజేస్తున్న కళ్లే నాగేశ్వరరావు

ఏలూరు రూరల్, మే11(ఆంధ్రజ్యోతి): కేథలిక్‌ల ఆధ్యాత్మిక జగతికి, వాటికన్ సిటీకి నూతన అధినేతగా ఎన్నికైన పోప్ లియో-14కు ఏలూరు మేత్రాసన పీఠాధిపతి పొలిమేర జయరావు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సామరస్యం, సంఘీభావం, సేవలు వంటి ఉన్నతాశయాలను పెంపొందించాల్సిన సమయంలో పోప్‌లియో వెలుగులోకి వచ్చారని ఆయన సందేశంలో పేర్కొన్నారు. ఈ మేరకు పోప్‌గా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మలగిరి పుణ్యక్షేత్ర అన్నదాన ట్రస్ట్ చైర్మన్ కళ్ళే నాగేశ్వరరావు, బిషప్ పొలిమేర జయరావును మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు.

గన్ని..డబుల్ బొనాంజా

(ఐదో పేజీ తరువాయి)

మురళీకృష్ణను అదృష్టం వరించింది. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఆయన్ని నియమిస్తూ ఆదివారం ప్రకటన వెలువడింది. సాధారణంగా పార్టీ నామినేటెడ్ పదవి విషయంలో అనేకమంది పోటీపడినా మురళీకృష్ణను గుర్తించి, నియమించడం విశేషం.

విధేయతే కలిసొచ్చింది : పార్టీకి అత్యంత విధేయుడుగా కొనసాగడం ఒక ఎత్తయితే, గత ఎన్నికల్లో ఉంగుటూరు నుంచి పోటీ చేసే అవకాశం కోల్పోవడం పార్టీ గుర్తించి మరీ గన్నికి నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ఉంగుటూరు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనే విషయంలో చివరివరకు టీడీపీ, జనసేనలో ఉత్కంఠ కొనసాగింది. చివరికి జనసేనకు కేటాయించడంతో, ఆ పార్టీయే బరిలో దిగి గెలుపొందింది. దీంతో ఈ స్థానం నుంచి మూడోసారి పోటీచేయాలని ఆశపడిన గన్నికి తగిన సమయంలో తగిన పదవి ఇస్తామంటూ టీడీపీ అధిష్ఠానం హామీ ఇచ్చింది. దీనికి తోడు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా గన్ని నియోజకవర్గాల్లో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించారు. మరికొన్నింటిని అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పార్టీకి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పార్టీ కోసం ఉంగుటూరు సీటును త్యాగం చేసినందుకు ప్రతిగా ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం సాగింది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ తన పదవికి రాజీనామా చేసినప్పుడు ఆ స్థానంలో గన్ని నియామకం ఖాయమని ప్రచారం సాగిన కార్యరూపం దాల్చలేదు. ఈ ఏడాది జనవరిలో పశ్చిమ గోదావరి పర్యటనకు వచ్చినప్పుడు నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన గన్ని వీరాంజనేయులను ఉద్దేశించి.. 'ఆప్కాబ్ చైర్మన్ గారూ రండి' అంటూ సాదరపూర్వకంగా పిలిచారు. అప్పటి నుంచి గన్నికి ఆప్కాబ్ ఖాయమంటూ పార్టీలో నమ్మకం ఏర్పడింది. తీరా గత డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌ల నామినేటెడ్ జాబితాలో గన్ని ప్రస్తావన లేకపోవడం, ఆయన అనుచరవర్గంలో టెన్షన్ పెంచింది. అయితే పార్టీ సీనియర్లు మాత్రం లోకేశ్ మాటలే నిజం అవుతాయంటూ గన్నికి భరోసా ఇచ్చారు. గన్ని ఏదైతే కోరుకుంటున్నారో అదే పదవి కట్టబెట్టడం పార్టీలో ఆయనకు ఉన్న పరపతికి నిదర్శనంగా భావిస్తున్నారు. అందరూ ఆశించినట్టుగానే ఒకవైపు డీసీసీబీ చైర్మన్ పదవి, మరోవైపు ఆప్కాబ్ చైర్మన్‌గా నామినేటెడ్ చేయడంతో గన్ని శిబిరంలో ఉత్సాహం ఉరకలేసింది. ఆప్కాబ్ చైర్మన్ పదవి దక్కడం ఉభయగోదావరి జిల్లాల్లో ఇదే ప్రథమం. అంతకు ముందు ఉమ్మడి కృష్ణాలో అత్యధికులు ఆప్కాబ్ చైర్మన్‌లుగా వ్యవహరించారు. ఈ మేరకు గన్నిని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ ఆదివారం భీమడోలులోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఆయనతో పాటు ఏలూరు టీడీపీ అధ్యక్షుడు పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, టీడీపీ నేత బెల్లంకొండ కిశోర్ ఉన్నారు.

మరి మా సంగతేంటి ? : డీసీసీబీ, డీసీఎంఎస్ టెన్షన్ కాస్త తీరింది. ఈ రెండింటి చైర్మన్ పదవులను తెలుగుదేశం, జనసేన అనుకూలురుకు దక్కాయి. రాష్ట్రస్థాయిలో అత్యంత కీలకమైన ఆప్కాబ్ చైర్మన్ గిరి జిల్లాకు దక్కడం పట్ల టీడీపీలో హర్షామోదాలు ఉన్నాయి. అయితే ఇంకోవైపు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న మరికొంతమంది సీనియర్లకు ఎప్పటిలోపు నామినేటెడ్ పదవులు దక్కుతాయో అంటూ పార్టీలో ఇప్పటికే కూనిరాగాలు వినిపిస్తున్నాయి.

స్వీయ జాగ్రత్తలతో.. ప్రమాదాల నివారణ

(ఐదో పేజీ తరువాయి)

వారిని కాపాడడానికి అగ్నిమాపకశాఖకు ఒక బోట్ ఉంది. లైఫ్ జాకెట్లు ఉన్నాయి. రోప్‌లు ఉన్నాయి. ఇటీవల చెరువుల్లో మరణించిన వారిని గాలించేందుకు ఎక్కువగా అగ్నిమాపక శాఖకు ఫోన్ చేస్తున్నారు. వాస్తవానికి ఆ పని రెవెన్యూ శాఖ చేపట్టాలి.

జిల్లాలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఉందా?

- డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ పూర్తిగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధీనంలోనే ఉం టుంది. అయితే విజయవాడ కేంద్రంగానే వీరు విధులను నిర్వర్తిస్తారు. అవసరమైన ప్పుడు మాకు సహాయ కారులుగా వస్తారు.

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టే సహాయక చర్యలు ?

- రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాల్లో చిక్కుపడిన వారిని బయటకు తీయడానికి ఐరన్ కట్టర్లను వినియోగిస్తాం. ఇటీవల ఏలూరు మెయిన్‌బైపాస్‌లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఐరన్ కట్టర్లను వినియోగించి క్షతగాత్రులను గోల్డెన్ అవర్‌లోపే ఆసుపత్రికి తరలించాం.

అత్యవసర సమయంలో ఏ నంబరుకు ఫోన్ చేయాలి?

- అగ్నిమాపక సహాయాన్ని పొందాలంటే 101 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే సమీప ఫైర్‌స్టేషన్‌కు వెళ్తుంది. వెంటనే సహాయ కార్యక్రమాలు చేపడతారు. ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగినా గంట రెండు గంటల వ్యవధిలోనే మిగిలిన ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రమా దాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.


శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గన్ని పూజలు


గన్నికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీలుగుమిల్లి నాయకులు


గన్నిని సన్మానిస్తున్న నిడమర్రు నాయకులు

గన్నికి అభినందనల వెల్లువ

- అప్కాబ్ చైర్మన్‌గా గన్ని ఖరారు
- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు

ద్వారకాతిరుమల, మే 11(ఆంధ్రజ్యోతి): ఐ.ఎస్.జగన్నాథపురంలో సుందరగిరిపై కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామిని అప్కాబ్ చైర్మన్‌గా ఎన్నికైన టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి మూలవిరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో అర్చకులు వేదాశీర్వచనం ఇచ్చారు. ఆయనతో టీడీపీ నేతలు ముత్తింటి సత్యనారాయణ, పోతన ధర్మరాజు, సిద్ధారావు పాల్గొన్నారు.

● కుక్కునూరు/ జీలుగుమిల్లి, మే 11(ఆంధ్రజ్యోతి): ఏలూరు అప్కాబ్ చైర్మన్‌గా ఎన్నికైన టీడీపీ జిల్లా అధ్యక్షులు గన్నీవీరాంజనేయులుకు కుక్కునూరు మండలాధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఈ ప్రకటనలో ఉప సర్పంచ్ పిచ్చుకరాజు, కోటగిరి సత్యనారాయణ, ఉదయ్ హర్షం వ్యక్తం చేశారు. గన్ని వీరాంజనేయులుకు పదవులు దక్కడం పట్ల జీలుగుమిల్లి టీడీపీ మండలాధ్యక్షులు సుంకవల్లి సాయి, నాయకులు తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, పైడిమాల కృష్ణ, ఉండవల్లి కిరణ్, ఆకిరెడ్డి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

● జంగారెడ్డిగూడెం : రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్, జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులును నియమించడం పట్ల టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, టీడీపీ సీనియర్ నాయకుడు పరిమి సత్తిపండు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉంగుటూరులో గన్ని నివాసం వద్ద ఆయనను కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, మహంకాళి రామ్మోహనరావు, గుమ్మడి ప్రసాద్, అల్లూరి రామకృష్ణ, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, సాయి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

● నిడమర్రు : ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు నియామకం పట్ల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నియామక ఉత్తర్వులు వెలువడిన వెంటనే నియోజకవర్గంలో శ్రేణులు భీమడోలులోని గన్ని క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లారు. మండలాధ్యక్షుడు ముత్యాల స్వామి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు బయల్దేరి వెళ్లి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్తినీడి నాని, ఆదిరెడ్డి చంద్రరావు, పోశింశెట్టి రాంమూర్తి, పైడికొండల శివాజీ, మహమ్మద్ గఫ్ఫార్‌ఖాన్, ముత్యాల పెదబాబు, మహమ్మద్ మాజిద్ పాల్గొన్నారు.

గన్ని క్యాంపు కార్యాలయంలో సంబరాలు


తల్లికి పాదాభివందనం చేస్తున్న గన్ని

భీమడోలు : భీమడోలు గన్ని క్యాంపు కార్యాలయంలో కూటమి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ తదితర నేతలు భీమడోలు క్యాంపు కార్యాలయానికి వచ్చి అభినందనలు తెలిపారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ ఫోన్‌లో గన్నిని అభినందించారు. మరోవైపు మాతృ దినోత్సవం సందర్భంగా ఆయన తల్లి సుమిత్రమ్మ వద్దకు వెళ్లి తల్లి ఆశీర్వచనం తీసుకున్నారు.


జంగారెడ్డిగూడెంలో పౌరసమాజం నాయకుల నివాళి


కుక్కునూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు


మురళీకి నివాళులర్పిస్తున్న గిరిజన ఉద్యోగులు

వీర జవాన్‌లకు నివాళి

టి.నర్సాపురం, మే 11(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో వీరజవాన్ ఎం.మురళీనాయక్, సచిన్ యాదవ్‌రావులకు కృష్ణాపురం గ్రామంలో బంజార బజరంగి భేరీ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ మేరకు ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు జరబల చందానాయక్ మాట్లాడుతూ మురళీ నాయక్, సచిన్ యాదవ్‌రావు త్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మరచిపోదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్, మాజీ సర్పంచ్ జరబల పూర్ణయ్య, భూక్యా రాంబాబు, భూక్యా జగన్నాథం, రామ్‌ప్రసాద్, రాములు, పోతురాజు, ధారవత్ కిషోర్ పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం : దేశంలో ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలని జంగారెడ్డిగూడెం పౌర సమాజం ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేసింది. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో సిటీ కేబుల్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన పౌర సమాజం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి, వీర మరణం పొందిన సైనికుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెట్టి గురునాథరావు, ఎంఎస్ఆర్, రావూరి కృష్ణ, పెనుమర్తి రామకుమార్, షేక్ ముస్తఫా, కొండ్రెడ్డి కిశోర్, వాసా సత్యనారాయణ, బి.వి.ఆర్.చౌదరి, పి.వి.రామలక్ష్మి, జి.ఎస్.ఎస్.మూర్తి, అచ్యుత శ్రీనివాసరావు, చిటికెల అచ్యుత రామయ్య, అలుగు ఆనంద శేఖర్, కరాటం ఉమ పాల్గొన్నారు.

● కుక్కునూరు : ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన మురళీ నాయక్, సచిన్ యాదవ్ రావులకు ఆదివారం రాత్రి కుక్కునూరులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు ఎం.యుగంధర్, వెంకన్నబాబు, ఎం.నరేశ్, రమణరాజు, ధనుంజయ్ పాల్గొన్నారు.

● పెదపాడు : పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను ఏరివేసేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని బీజేపీ ఆధ్వర్యంలో అప్పనవీడు అభయాంజనేయస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రం కిశోర్ మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాల మేరకు పూజలు నిర్వహించినట్టు తెలిపారు. బీజేపీ నాయకులతో పాటుగా టీడీపీ, జనసేన నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని లక్ష్మీకృష్ణ ప్రసాద్, వేమూరి శ్రీనివాసరావు, ఉండవల్లి వెంకట్రావు, వడ్డి వాసవి, బెక్కం లక్ష్మీనారాయణ, పామర్తి చినరంగారావు, గుమ్మడి చైతన్య పాల్గొన్నారు.

● చింతలపూడి : వీర జవాన్ మురళీ నాయక్‌కు ఏపీ గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో నివాళులర్పించారు. ముందుగా వీర జవాన్ మురళీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భూక్యా రాము మాట్లాడుతూ భారతమాత సేవలో తన ప్రాణాలను అర్పించిన మురళీ త్యాగం భారత సమాజానికి, దేశ యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు దాసరి బాలకృష్ణ, నాగేశ్వరరావు, ఆంజనేయ నాయక్, వి.మోహన్‌రావు పాల్గొన్నారు.

11వ వరోజుకు చేరిన వేసవి శిక్షణ తరగతులు


ఏలూరు గ్రంథాలయంలో హాజరైన చిన్నారులు

ఏలూరు రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి) : ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం నాటికి వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 11వ రోజుకు చేరాయి. రిసోర్స్ పర్సన్ కె.తరుణ్ విద్యార్థులకు భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు జీవిత విశేషాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది బి.రమేశ్, ఎం.డి.అస్లాంపాషా పాల్గొన్నారు.

● పుస్తక పఠనంతో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ధర్మాజీగూడెం గ్రంథాలయాధికారి సి.హెచ్.వెంకట రమణ అన్నారు. వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఆదివారం ధర్మాజీగూడెం గ్రంథాలయంలో విద్యార్థులకు చెస్ పట్ల అవగాహన కల్పించారు.

● కామవరపుకోట : స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద విద్యార్థులతో వేసవి శిక్షణ శిబిరాన్ని గ్రంథ పాలకులు భీమరాజు నిర్వహించారు. విద్యార్థులకు ఆటపాటలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవ్వడానికి పల్లెనిద్ర దోహదం


పల్లెనిద్రలో పోలీసులు

పెదవేగి, మే 11(ఆంధ్రజ్యోతి) : పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా పోలీసులు - ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పడటానికి దోహదపడుతుందని పెదవేగి సీఐ కె.వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశాలను అనుసరించి, నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ సూచనలతో పెదవేగి మండలం రాయన్నపాలెం పంచాయతీ లెల్లగూడెంలో శనివారం రాత్రి పెదవేగి సీఐ కె.వెంకటేశ్వరరావు, ఎస్ఐ కె.రామకృష్ణ పల్లెనిద్ర చేశారు. వారితో మమేకమై స్థానిక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవ్వరైనా సైబర్ మోసానికి గురైతే తక్షణం 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. రహస్య సమాచారం ఉంటే నేరుగా ఎస్పీ(9550351100)కి వాట్సప్ ద్వారా సమాచారం అందించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడానికి ప్రభుత్వం 1972 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సమాచారం ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.


రంగాపురంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు


పట్లూరు జడ్పీ హైస్కూల్లో కలిసిన పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెదపాడు/ లింగపాలెం, మే 11(ఆంధ్రజ్యోతి) : వట్లూరు జడ్పీ హైస్కూల్లో 2002-03 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. 22 ఏళ్ల క్రితం ఒక చోట చదువుకుంటూ ఆడిపాడిన వారంతా ఒకచోట సమావేశమై ఆనాటి జ్ఞాపకాలను ఒకరితో మరోకరు పంచుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. లింగపాలెం మండలం రంగాపురం హైస్కూల్లో 2006-07లో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. దాదాపు పదిహేనేళ్ల తరువాత ఒక చోటకు చేరి ఒకరినొకరు మురిసిపోయారు. ఆనాటి గురువులు హెచ్‌ఎం సత్యవాణి, బ్రహ్మజీ, జయరాజు, మోహన్, లక్ష్మీ, రంగమ్మ, దుర్గారావు, సీత, పవన్‌లను ఘనంగా సన్మానించారు.



విద్యార్థినికి ఎమ్మెల్యే చంటి సన్మానం దృశ్యం

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత

ఏలూరు రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): లబ్ధిపొందిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకున్న తరువాత ఇతరులకు సాయం చేసేందుకు ముందుకు రావాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వాసవి అవార్డ్స్ పేరుతో 5000 చొప్పున స్కాలర్‌షిప్‌లను అధ్యక్షుడు దివ్వెల జైబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అందజేశారు.

లింగపాలెం మండలంలో సన్మానం..



లింగపాలెం, మే 11 (ఆంధ్రజ్యోతి) : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని పిల్లల శ్రీని వాస్ యాదవ్ అన్నారు. అయ్యప్పరాజు గూడెం, కలరాయనగూడెం పాఠశాలల్లో టెన్త్‌లో ఎక్కువ మా ర్కులు సాధించిన సిలారపు అఖిల్, సిలారపు, వెన్నెల, బత్తిన గాయత్రి అనే విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్‌ఎం శ్రీనివాస్‌ను విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ముల్పూరి పిచ్చయ్య చౌదరి, నందిగం సుబ్బారావు, సిలారపు బాబి, దాసరి మోహన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

టి.నర్సాపురం, మే 11(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని రాణావెల్ఫేర్ సొసైటీ ఏలూరు జిల్లా అధ్యక్షులు షేక్ జకీర్ హుస్సేన్ తెలిపారు. బండివారిగూడెం గ్రామంలో రాణావెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుంకర నారాయణమూర్తి పుట్టిన రోజును పురస్కరించుకుని సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు.

వేగివాడలో ఎమ్మెల్యే చింతమనేని పర్యటన

పెదవేగి, మే 11(ఆంధ్రజ్యోతి) : వేగివాడలో గ్రామంలో డ్రెయిన్ల నిర్వహణపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ అధ్వాన్నంగా ఉన్న రహదారులు, డ్రెయిన్లను తక్షణం అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వేగివాడ గ్రామ సర్పంచ్ పంది ప్రభావతీ సూర్యచంద్రరావు, పార్టీ నాయకులు ఈడ్పుగంటి అనిల్, మాదు రవికుమార్, కొనకళ్ల శివమణి, బొకినాల రాంబాబు, చేకూరి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.


తనిఖీలు చేస్తున్న పోలీసులు

పోలీసుల విస్తృత తనిఖీలు

జంగారెడ్డిగూడెం, మే 11(ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం పట్టణంలో సీఐ కృష్ణబాబు ఆధ్వర్యంలో ఎస్సై ఎస్.కె.జబీర్ పట్టణంలో ఆదివారం వాహనాలు, బస్టాండులో పార్శిల్ సర్వీసు, అనుమానం వచ్చిన ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు చేశారు. మండలంలోని లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిలో ఎస్.ఐ. శశాంక వాహనాలు తనిఖీలు చేశారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణబాబు ప్రజలకు సూచించారు.

బస్ షెల్టర్ ప్రారంభం

పోలవరం, మే 11(ఆంధ్రజ్యోతి) : యడ్లగూడెం సెంటర్‌లో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. సర్పంచ్ పొడుం పుష్ప భర్త సీతారామయ్య జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్‌ని స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో అలంకరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛందంగా బస్ షెల్టర్ నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్ పుష్ప, ఉప సర్పంచ్ కోరశిక శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మంగిన కొండ,శ్యామ్, సంపతిరావు, అక్కాబత్తుల రాజు, నారాయణరావు పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

లింగపాలెం, మే11(ఆంధ్రజ్యోతి): జూదం నిర్వహిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ కె.వెంకన్న మాట్లాడుతూ బోగోలులో జూదం నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి ఆరుగురిని అరెస్టుచేసి వారి నుంచి రూ.3,700 నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

చింతలపూడి, మే 11(ఆంధ్రజ్యోతి) : పతంగులగూడెం గ్రామంలో సారా స్థావరాలపై ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ అధికారులు దాడులు నిర్వహించి వంద లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా సీఐ పి.అశోక్ మాట్లాడుతూ సారా కాస్తున్న ఇస్లావత్ కోటేశ్వరరావు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పోతునూరు టీడీపీ గ్రామాధ్యక్షుడిగా లక్ష్మణ్ యాదవ్



దెందులూరు, మే 11 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ పోతునూరు గ్రామాధ్యక్షుడిగా ఎన్నికైన నున్న లక్ష్మణ్ యాదవ్‌కు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్పగుచ్ఛం అందజేసి ఆదివారం అభినం దనలు తెలిపారు. దెందులూరు మండలాధ్య క్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు), నాయకులు మోతుకూరి నాని ఆధ్వర్యంలో లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బోడేటి మోహన్ బాబు, కొత్త సాంబశివరావు, చలసాని రాంబాబు, తలారి ధన్యకుమార్, గండి రాజా, లంక అప్పారావు, బాయి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరుడికి పూజలు

కామవరపుకోట, మే11(ఆంధ్రజ్యోతి) : ఉప్పలపాడులోని అన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకుని అభిషేకం నిర్వహించి బిళ్వార్చన జరిపారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇలపర్తి ప్రసాద్‌శర్మ భక్తులతో పూజలు చేయించారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు



పెదవేగి, మే 11 (ఆంధ్రజ్యోతి) : రాట్నాలకుంటలో కొలువైన శ్రీరాట్నాలమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. ఆలయ అర్చకులు పావులూరి వీరవెంకట రామసత్య నారాయణ శర్మ, రుద్రపాక మోహన దుర్గా శేషగిరిరావు, పావులూరి పూర్ణయ్యశర్మ, చావలి సాయి అమ్మవారికి లలితా సహస్రనామ దేవీ ఖడ్గమాలార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశామని ఈవో సతీశ్ కుమార్ తెలిపారు.

ఏఐటీయూసీలో కార్మికుల చేరిక

ఏలూరు కార్పొరేషన్, మే 11(ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న దాదాపు 150 మంది కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. సీపీఐ కార్యాలయంలో ఆదివారం చేరిన కార్మికులు మాట్లాడుతూ ఏఐటీయూసీ వలన తమకు ప్రయోజనం చేకూరుతుందనే ఆశతో చేరినట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసడాంగే, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సీపీఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, పళ్ళెం కిషోర్ ఉన్నారు.

వైభవంగా సోమేశ్వరస్వామి కల్యాణం



కలిదిండి మే 11 (ఆంధ్రజ్యోతి): కోరుకొల్లులో పార్వతీ సమేత సోమేశ్వరస్వామి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. రుద్రాభిషేకం, నిత్యోపాసన బలిహరణ తదితర పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

స్థలం వివాదంలో గొడ్డలితో దాడి

కలిదిండి మే 11 (ఆంధ్రజ్యోతి): స్థలం వివాదం పురస్కరించుకుని గొడ్డలితో దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. మండలంలోని సున్నంపూడి గ్రామానికి చెందిన వాటాల నాగబాబుపై అదే గ్రామానికి చెందిన వాటాల నాగరాజు ఆదివారం గొడ్డలితో దాడి చేసి తలపై గాయపర్చాడు. క్షతగాత్రుడిని ఆకివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వీయ జాగ్రత్తలతో..
ప్రమాదాల నివారణ

(ఐదో పేజీ తరువాయి)

వారిని కాపాడడానికి అగ్నిమాపకశాఖకు ఒక బోట్ ఉంది. లైఫ్ జాకెట్లు ఉన్నాయి. రోప్‌లు ఉన్నాయి. ఇటీవల చెరువుల్లో మరణించిన వారిని గాలించేందుకు ఎక్కువగా అగ్నిమాపక శాఖకు ఫోన్ చేస్తున్నారు. వాస్తవానికి ఆ పని రెవెన్యూ శాఖ చేపట్టాలి.

జిల్లాలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఉందా?

● డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ పూర్తిగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధీనంలోనే ఉం టుంది. అయితే విజయవాడ కేంద్రంగానే వీరు విధులను నిర్వర్తిస్తారు. అవసరమైన ప్పుడు మాకు సహాయ కారులుగా వస్తారు.

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టే సహాయక చర్యలు ?

● రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాల్లో చిక్కుపడిన వారిని బయటకు తీయడానికి ఐరన్ కట్టర్లను వినియోగిస్తాం. ఇటీవల ఏలూరు మెయిన్‌బైపాస్‌లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఐరన్ కట్టర్లను వినియోగించి క్షతగాత్రులను గోల్డెన్ అవర్‌లోపే ఆసుపత్రికి తరలించాం.

అత్యవసర సమయంలో ఏ నంబరుకు ఫోన్ చేయాలి?

● అగ్నిమాపక సహాయాన్ని పొందాలంటే 101 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే సమీప ఫైర్‌స్టేషన్‌కు వెళ్తుంది. వెంటనే సహాయ కార్యక్రమాలు చేపడతారు. ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగినా గంట రెండు గంటల వ్యవధిలోనే మిగిలిన ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రమా దాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

గన్ని..డబుల్ బొనాంజా

(ఐదో పేజీ తరువాయి)

మురళీకృష్ణను అదృష్టం వరించింది. డీసీఎంఎస్ ఛైర్మన్‌గా ఆయన్ని నియమిస్తూ ఆదివారం ప్రకటన వెలువడింది. సాధారణంగా పార్టీ నామినేటెడ్ పదవి విషయంలో అనేకమంది పోటీపడినా మురళీకృష్ణను గుర్తించి, నియమించడం విశేషం.

విధేయతే కలిసొచ్చింది

పార్టీకి అత్యంత విధేయుడుగా కొనసాగడం ఒక ఎత్తయితే, గత ఎన్నికల్లో ఉంగుటూరు నుంచి పోటీ చేసే అవకాశం కోల్పోవడం పార్టీ గుర్తించి మరీ గన్నికి నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ఉంగుటూరు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనే విషయంలో చివరివరకు టీడీపీ, జనసేనలో ఉత్కంఠ కొనసాగింది. చివరికి జనసేనకు కేటాయించడంతో, ఆ పార్టీయే బరిలో దిగి గెలుపొందింది. దీంతో ఈ స్థానం నుంచి మూడోసారి పోటీచేయాలని ఆశపడిన గన్నికి తగిన సమయంలో తగిన పదవి ఇస్తామంటూ టీడీపీ అధిష్ఠానం హామీ ఇచ్చింది. దీనికి తోడు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా గన్ని నియోజకవర్గాల్లో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించారు. మరికొన్నింటిని అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పార్టీకి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పార్టీ కోసం ఉంగుటూరు సీటును త్యాగం చేసినందుకు ప్రతిగా ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం సాగింది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ తన పదవికి రాజీనామా చేసినప్పుడు ఆ స్థానంలో గన్ని నియామకం ఖాయమని ప్రచారం సాగిన కార్యరూపం దాల్చలేదు. ఈ ఏడాది జనవరిలో పశ్చిమ గోదావరి పర్యటనకు వచ్చినప్పుడు నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన గన్ని వీరాంజనేయులను ఉద్దేశించి.. 'ఆప్కాబ్ ఛైర్మన్ గారూ రండి' అంటూ సాదరపూర్వకంగా పిలిచారు. అప్పటి నుంచి గన్నికి ఆప్కాబ్ ఖాయమంటూ పార్టీలో నమ్మకం ఏర్పడింది. తీరా గత డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్‌ల నామినేటెడ్ జాబితాలో గన్ని ప్రస్తావన లేకపోవడం, ఆయన అనుచరవర్గంలో టెన్షన్ పెంచింది. అయితే పార్టీ సీనియర్లు మాత్రం లోకేశ్ మాటలే నిజం అవుతాయంటూ గన్నికి భరోసా ఇచ్చారు. గన్ని ఏదైతే కోరుకుంటున్నారో అదే పదవి కట్టబెట్టడం పార్టీలో ఆయనకు ఉన్న పరపతికి నిదర్శనంగా భావిస్తున్నారు. అందరూ ఆశించనట్లుగానే ఒకవైపు డీసీసీబీ ఛైర్మన్ పదవి, మరోవైపు ఆప్కాబ్ ఛైర్మన్‌గా నామినేటెడ్ చేయడంతో గన్ని శిబిరంలో ఉత్సాహం ఉరకలేసింది. ఆప్కాబ్ ఛైర్మన్ పదవి దక్కడం ఉభయగోదావరి జిల్లాల్లో ఇదే ప్రథమం. అంతకు ముందు ఉమ్మడి కృష్ణాలో అత్యధికులు ఆప్కాబ్ ఛైర్మన్‌లుగా వ్యవహరించారు. ఆప్కాబ్ ఛైర్మన్‌గా నియమితులైన వీరాంజనేయులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ ఆదివారం భీమడోలులోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఆయనతో పాటు ఏలూరు టీడీపీ అధ్యక్షుడు పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, టీడీపీ నేత బెల్లంకొండ కిశోర్ ఉన్నారు.

మరి మా సంగతేంటి ?

డీసీసీబీ, డీసీఎంఎస్ టెన్షన్ కాస్త తీరింది. ఈ రెండింటి ఛైర్మన్ పదవులను తెలుగుదేశం, జనసేన అనుకూలురుకు దక్కాయి. రాష్ట్రస్థాయిలో అత్యంత కీలమైన ఆప్కాబ్ ఛైర్మన్ గిరి జిల్లాకు దక్కడం పట్ల టీడీపీలో హర్షామోదాలు ఉన్నాయి. అయితే ఇంకోవైపు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న మరికొంతమంది సీనియర్లకు ఎప్పటిలోపు నామినేటెడ్ పదవులు దక్కుతాయో అంటూ పార్టీలో ఇప్పటికే కూనిరాగాలు వినిపిస్తున్నాయి.



మండవల్లిలో 165వ జాతీయ రహదారి వెంబడి విద్యుత్ దీపాలు లేక చీకటిగా ఉన్న దృశ్యం

హైవే రోడ్డుపై అంధకారం

» మండవల్లిలో విద్యుత్ స్తంభాలు ఉన్నా లైట్లు లేక చీకటిమయం » తరచూ వాహన ప్రమాదాలు

మండవల్లి మే 11(ఆంధ్రజ్యోతి): మండవల్లిలో 165 జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు లేకపోవడంతో చీకటిమయంగా మారింది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. మండవల్లిలో హైవే పనులు దాదాపుగా పూర్తయి డివైడర్ నిర్మాణం కూడా చేపట్టినప్పటిక స్తంభాలకు విద్యుత్ దీపాలు అమర్చకపోవడంతో హైవే అంధకారంగా చిక్కుకున్నట్లు కనిపిస్తున్నది. హైవే నిర్మాణం పనులు ఇంకా జరుగుతున్నందున పలుచోట్ల రోడ్డు డైవెర్షన్ బోర్డులు, పీపాలు, కర్రలు, మట్టి మూటలతో అక్కడక్కడ అడ్డుపెట్టారు. రోడ్డుకు ఇరువైపులా లైట్లు లేకపోవడంతో సరైన కాంతి లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం రాత్రి డివైడరును ఢీకొని ఒక వ్యక్తి గాయాలు పాలయ్యాడు. అతని మోటారుసైకిల్ కూడా బాగా దెబ్బతింది.

ప్రమాదకరంగా రహదారి మార్జిన్లు



పోలవరం-మంకొల్లు మధ్య కోతకు గరైన రహదారి మార్జిన్

చాట్రాయి, మే 11(ఆంధ్రజ్యోతి): విస్సన్నపేట-వెలగలపల్లి ఆర్అండ్‌బీ రహదారి(వివిరోడ్డు)లో నరసాపురం నుంచి తమ్మిలేరు ప్రాజెక్టు రెగ్యులేటర్ వరకు రోడ్డు మార్జిన్లు కోతకు గురికావటంతో ఈ రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. నరసాపురం నుంచి తమ్మిలేరు ప్రాజెక్టు రెగ్యులేటర్ వరకు 15 కిలో మీటర్లు దూరం సింగిల్ లేన్ రహదారి. సుదీర్ఘకాలం నుంచి మార్జిన్లకు మరమ్మతులు లేకపోవటం వలన, భారీ వర్షాలు, వాహనాల తాకిడికి రోడ్డు మార్జిన్లు అడుగు లోతు నుంచి రెండు అడుగుల లోతు వరకు కోతకు గురయ్యాయి. బస్సు గాని భారీ వాహనం కానీ ఎదురు వస్తే చిన్నకార్లు ద్విచక్రవాహనాలు తప్పుకోవటం కష్టతరంగా మారింది. ఇది ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలను కలిపే రహదారి కావటంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. జంగారెడ్డిగూడెం ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేకి ఈ రహదారి మీదుగా నిత్యం అధిక సంఖ్యలో భారీ వాహనాలతో కంకరు తరలిస్తున్నారు. సింగిల్ లేన్ రోడ్డులో ఈ వాహనాలు అతివేగంగా నడుపుతుండటం వలన ద్విచక్రవాహనాలు చిన్నకార్లు చోదకులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి సమయాలలో ద్విచక్రవాహన చోదకులు కిందపడి గాయాలపాలవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కనీసం రోడ్డు మార్జిన్లకు మరమ్మతులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రయాణించాలంటే భయం



ఈ రోడ్డులో మార్జిన్లు దారుణంగా కోతకు గురయ్యాయి. దీనికి తోడు భారీ వాహనాలు వేగంగా దూసుకుపోతున్నాయి. ఎదురుగా వేగంగా వాహనం వస్తుంటే కంగారు పడి రోడ్డు దిగితే కింద పడిపోవటమే.

- మొలుగుమాటి బాబూరావు, పోలవరం

నిధులు వస్తే మరమ్మతులు చేస్తాం-డీఈఈ

రోడ్డు విస్తరణకు రూ.15 కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాము. నిధులు మంజూరైతే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నుంచి మెయింటినెన్స్ నిధులు విడుదలైతే రహదారి మార్జిన్లకు మరమ్మతులు చేస్తాం.

- బాబూరావు, డీఈఈ, ఆర్అండ్‌బీ

గ్రామ అధ్యక్ష పదవులకు తెలుగు తమ్ముళ్ల పోటీ

పలు గ్రామాల్లో అధిష్ఠానానికి పేర్లు



గుడిపాడులో సమావేశమైన టీడీపీ నాయకులు

ముసునూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): గ్రామ టీడీపీ అధ్యక్ష పదవి కోసం పలు గ్రామాల్లో తెలుగు తమ్ముళ్ళ మధ్య పోటీ నెలకొంది. గతంలో ఎన్నడూలేని విధంగా పార్టీ పదవులకు పోటీ పడుతుండటంతో ఏకగ్రీవం కోసం నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. గుళ్ళపూడి గ్రామ టీడీపీ అధ్యక్ష పదవికి మందలపు గంగాధరరావు (బుజ్జి), మందలపు ధర్మరాజులు పోటీ పడటంతో ఇద్దరి పేర్లను అధిష్ఠానానికి పంపినట్లు పరిశీలకుడు అక్కినేని చందు తెలిపారు. చెక్కపల్లి అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడుతున్న క్రమంలో ఏకాభిప్రాయం కోసం నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. కాటేపల్లి సత్యనారాయణ (పెదబాబు), పాకనాటి సత్యనారాయణ, తోట ప్రభాకర్‌రావుల మధ్య పోటీ నెలకొనటంతో వీరి పేర్లను అధిష్ఠానానికి పంపుతూ పరిశీలకులు నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా లోపూడి అధ్యక్ష పదవికి సైతం చలమాల వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు వేంపాటి శ్రీనివాసరావు పోటీ పడటంతో వీరు పేర్లు అధిష్ఠానానికి వెళ్ళాయి. ముసునూరు, కొర్లకుంట గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రమణక్కపేట, గోపవరం గ్రామాల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ సోమవారం జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐదు గ్రామాల్లో అధ్యక్ష పదవి కోసం పోటీ నెలకొందని, వారి పేర్లను అధిష్ఠానానికి పంపడం జరిగిందని, త్వరలోనే ఎంపిక పూర్తి అవుతుందని మాజీ మండల అధ్యక్షులు దేవినేని ధలారాం తెలిపారు. ఇప్పటికే తొమ్మిది గ్రామాల్లో గ్రామ కమిటీల ఎంపిక పూర్తయిందని, మరో రెండు గ్రామాల్లో ఈ ప్రక్రియ జరగాల్సి ఉందని ఆయన చెప్పారు.

అక్రమ మట్టి రవాణా నివారణకు చర్యలు

నూజివీడు, మే 11 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలంలోని అన్ని గ్రామాల్లో అక్రమ మట్టి రవాణా జరగకుండా రెవెన్యూ అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించడం జరిగిందని తహసీల్దార్ బి.భద్రి తెలిపారు. ఈ నేపథ్యంలో సుంకొల్లు గ్రామంలోని చెరువులో అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం అందిన వెంటనే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని చెరువు దగ్గరికి పంపడం జరిగిందని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారి అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్నట్టు తెలిపారు.

తుక్కులూరు టీడీపీ అధ్యక్షుడిగా సురేశ్



నూజివీడు, మే 11 (ఆంధ్రజ్యోతి):నూజివీడు మండలం తుక్కులూరు గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా అన్నే సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ తెలుగుదేశంపార్టీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. మండల తెలుగుదేశంపార్టీ నాయకులు రఘుబాబు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.



సమావేశమైన సీఐటీయూ నాయకులు

'పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం'

నూజివీడు, మే 11 (ఆంధ్రజ్యోతి):దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక వర్గాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నూజివీడు సీఐటీయూ కార్యాలయంలో ఎస్ఆర్ హనుమాన్లు అధ్యక్షతన సీఐటీయూ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాన్ని రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూల విధానాన్ని అమలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఇదే సందర్భంలో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సురేంద్ర నాగూర్, రంగారావు, నాగరాజు, నరేష్, స్టాలిన్, శ్రీనివాసరావు, ఏకెడి ప్రసాద్, ఏసు, రమేష్, ఆదిలక్ష్మి, నాగమణి, రజిని, రాజేష్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు



బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పట్టణ సీఐ, తదితరులు

నూజివీడు, మే 11 (ఆంధ్రజ్యోతి):నూజివీడు పట్టణంలో పట్టణ సీఐ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో అవాంఛిత వస్తువుల రవాణా, లిక్కర్, మత్తుపదార్థాలు రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘాను కొనసాగిస్తున్నట్లు సీఐ సత్యశ్రీనివాస్ తెలిపారు. .


కైకలూరు కవికి సాహితీరత్న బిరుదు



దండే బెనర్జీని సాహితి రత్న బిరుదుతో సత్కరిస్తున్న నిర్వాహకులు

కైకలూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): కైకలూరుకు చెందిన సహజకవి దండే బెనర్జీకి సాహితి రత్న బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఆదివారం ఏలూరు తంగెళ్ళమూడి మహాలక్ష్మీ గోపాలస్వామి కల్యాణమండపంలో ప్రపంచ తెలుగుసాహిత సంబరాలు నిర్వహించారు. ఈ సాహితి సంబరాల్లో కైకలూరుకు చెందిన సహజకవి దండే బెనర్జీ సామాజిక ఇతివృత్త రచనలు ఎంతో విశేషంగా ఆకట్టుకోవడంతో సంస్థ నిర్వహకులు సాహితిరత్న బిరుదుతో సత్కరించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475



ముదినేపల్లిలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, తదితరులు

ముదినేపల్లిలో జై జవాన్ ర్యాలీ

ముదినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదంపై భారత్ చేపట్టిన చర్యలు విజయవంత కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం ముదినేపల్లిలో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేతపట్టి జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ముదినేపల్లి ఎస్ఐ వీరభద్రరావు, స్థానిక విద్యాసంస్థ ప్రిన్సిపాల్ రఘురామయ్య, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కూనపరెడ్డి సత్యనారాయణ, డాక్టర్ అంబుల మనోజ్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. యుద్ధంలో మరణించిన మురళీ నాయక్‌కు ఘన నివాళులర్పించారు.

వీర జవాన్ నాయక్‌కు ఘన నివాళి

ముసునూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత్ - పాక్ యుద్ధభూమిలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన జవాన్ మురళీనాయక్‌కు ఆదివారం రమణక్కపేటలో ఐసా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి గరికే అఖిల్ వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రతకు, ఉగ్రవాదాన్ని అణిచివేతకు సరిహద్దులు వద్ద ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న ప్రతి జవాన్‌కు సెల్యూట్ చేయాలన్నారు. పాక్ దాడుల్లో ఎదురు నిలిచి పోరాడి వీర మరణం పొందిన జవాన్ మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉండాలని అఖిల్ కోరారు.



కాట్రేనిపాడులో లక్ష్మీనరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ముద్దరబోయిన

టీడీపీ నాయకుల కుటుంబాలకు పరామర్శ

ముసునూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్రేనిపాడులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నాయకుల కుటుంబాలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. మాజీ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ టీడీపీ నాయకులు సూర్యదేవర లక్ష్మీనరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ముద్దరబోయిన పరామర్శించారు. అలాగే మాజీ సర్పంచ్ పిన్నిబోయిన సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన ముద్దరబోయిన ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



ముదినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ముదినేపల్లిలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. చదరంగం, క్యారమ్స్, లెమన్ అండ్ స్పూన్ తదితర పోటీలు నిర్వహించిన అనంతరం ఆమె నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

ఘనంగా లక్ష్మీనృశింహస్వామి జయంతి





వరహాపట్నం శ్రీలక్ష్మీనృశింహస్వామికి లక్షతులసి పూజ.. ఆగిరిపల్లిలో అలంకరణలో లక్ష్మీ నరసింహ స్వామి

కైకలూరు, మే 11(ఆంధ్రజ్యోతి): వరహాపట్నం శ్రీలక్ష్మీనృశింహస్వామి జయంతి సందర్భంగా స్వామివారికి లక్ష తులసి పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం సుదర్శన సహిత శ్రీనృశింహయాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొనగా ఆలయ కార్యనిర్వహణాధికారి వీఎస్‌కె శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లును నిర్వహించారు.

ఆగిరిపల్లి: శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నరసింహ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి విశేష స్నపన, అలంకరణ, అర్చనలు, శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శన మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, నీరాజన మంత్రిపుష్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథస్వామి కల్యాణోత్సవం



ముదినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): వడాలి గ్రామంలో సుభద్ర, బలరామ సహిత జగన్నాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి తన్మూర్తి శ్రీరుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. దేవస్థానం వద్ద విశేష రీతిలో ఆచార సాంప్రదాయాల ప్రకారం ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై స్వామివార్ల కల్యాణాన్ని అర్చకులు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, శ్రీనివాసుల ఫణికుమార్ నిర్వహించారు. వడాలితోపాటు పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు కల్యాణాన్ని తిలకించారు. కోడూరులోని లోకేశ్వర జనార్దనస్వామి దేవస్థానంలో స్వామివార్ల కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. దేవస్థానం ఈవో మౌనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించి పూజలు నిర్వహించారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం



కైకలూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం కైకలూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఈ కల్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాల మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా నిర్వహించారు. కైకలూరు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ప్రాంగణం కిటకిటలాడింది. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణం జరిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వీఎస్‌కె శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

వైభవంగా పెద్దింటమ్మ జాతర



జాతరలో పాల్గొన్న భక్తులు

కలిదిండి మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో పెదపుట్లపూడి జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించగా, మహిళలు పసుపు, కుంకుమ, టెంకాయలు సమర్పించారు. వేడి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు బందోబస్తు నిర్వహించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఏ.శ్రీనివాస్, డీసీ ఛైర్మన్ ముద్దం భోగేశ్వరరావు, కూటమి నాయకులు దుగ్గిరాల పరమేశ్వరరావు, దున్న భోగేశ్వరరావు, గోపాలరావు, ఎత్తిపోతల కమిటీ ఛైర్మన్ వేగిరెడ్డి చిన్నారావు, సర్పంచ్ మోకా లక్ష్మీరామకృష్ణ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు

ముదినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం అధిక సంఖ్యలో నాగ ప్రతిష్ఠలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హోమ కార్యక్రమాలను జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దేవస్థానం ఏసీ ఆర్.గంగా శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.

మెకానిక్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

ముదినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : టూ వీలర్స్ మెకానిక్‌లు, వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పాటు అందించాలని రాష్ట్ర టూవీలర్స్ మెకానిక్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలినేని ధర్మారావు అన్నారు. ఆదివారం ముదినేపల్లిలో అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఆసిస్ వలి అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ధర్మారావు మాట్లాడుతూ మెకానిక్‌లకు ప్రభుత్వం ప్రత్యేక రుణ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి కృష్ణాజిల్లా కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఎస్‌కె యూసఫ్, కోశాధికారిగా ఫణీంద్ర, కార్యవర్గ సభ్యుడిగా సులేమాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ముదినేపల్లి ఎస్ఐ వీరభద్రరావు, ముదినేపల్లి టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాగరాజు పాల్గొన్నారు.



కైకలూరు వారపు సంత వద్ద రహదారిపై గోతులు పూడ్చిన దృశ్యం

గోతులు పూడ్చిన పోలీసులు

కైకలూరు, మే 11(ఆంధ్రజ్యోతి): రహదారి ప్రమాదాల నివారణకు పోలీసులు స్వచ్ఛందంగా రహదారి మరమ్మతులు నిర్వహించారు. ఆదివారం కైకలూరు వారపుసంత నుంచి బైపాస్ రోడ్డులోకి వెళ్లే ప్రదేశంలో ఏర్పడిన పెద్దపెద్ద గోతులను కైకలూరు టౌన్ సీఐ పి.కృష్ణ, ఎస్సైలు వెంకటకుమార్, శ్రీను ఆధ్వర్యంలో పూడ్చివేశారు. బైపాస్ మలుపు ఉండడంతో అనేక వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్వచ్ఛందంగా రహదారి మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 11868

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234